# పల్లేరు శిక్షు

అంబాజీరావు హడావిడిగా గేటు తీసుకుని లోపలికొస్తూ ఇంటి ఓనరు గుర్తుకు రాగా పిల్లిలా మెల్లగా అడుగులో అడుగు వేస్తూ, తనని గమనిస్తున్నాడేమోనని చూసి వెళుతూ క్రిందపడి వున్న అరటికాయ తొక్కను చూసుకోకుండా దాని మీద కాలు వేసి జర్రున జారి దభీమని క్రిందపడి నొప్పితో అమ్మో అని బిగ్గరగా అరవబోయి, శబ్దం బయటకొస్తే ఓనరు ఇంట్లోనుండి బయట కొస్తాడని భయపడి చటుక్కున చేతితో నోరు మూసుకుని గబుక్కున లేవబోయి, నడుం కలుక్కుమనగా కెవ్వున అరచి చతికిల పడగా సదరు ఓనరుగారు కుర్చీలో కూర్చుని కాలు మీద కాలు వేసుకుని చేతిలోని సిగరెట్ విలాసంగా కాలుస్తూ— "పడ్డావా నాయనా! దిక్కులు చూస్తూ, దిక్కుమాలిన ఓనర్ని తప్పించుకు వెళదామనే మాయదారి ఆలోచన్లు బుర్రలో తొలుస్తుంటే జరిగే పరిణామం ఇంతేమరి. పడితే పడ్డావు కానీ ఇలా రా లేపుతాను" అన్నాడు రెండు చేతులు జాపుతూ.

అంబాజీరావు గుండె ఆగినంత పనైంది. దెబ్బలు తగిలినందుకు బాధపడలేదు. ఆ ఓనరు కంట పడినందుకు కోపంగా లేచి దుమ్ముదులుపుకుని విసురుగా వెళ్ళిపోయాడు. అతని వెనకే ఓనరు అంబాజీరావును అనుసరించాడు.

"అంబాజీరావ్! మధ్యాహ్నం క్లాసెగ్గొట్టి యిలారావడం ఏమి బాగుండలేదు. మరీ మాయదారి కాలం, చదువు కొండెక్కి అని డబ్బు తగలేసి కాలేజీకి పంపుతుంటే ఇలా పలికిమాలిన పనులు చేసి ఆఖరికి......."

"ఓరి భగవంతుడోయ్! ఇదేం ఖర్మరా బాబూ! నేనేం పాపం చేశానని వాకిలాంటి ఓనర్ని ప్రసాదించావ్! వీడి నోరుపడిపోను. వీడికి పక్షవాతం రాను. వీడికి గుండె నొప్పిరాను. ఆనోరు చూడు అరిగిపోయిన రికార్డులా, ఆన్‌చేసిన రేడియోలా, పిచ్చెక్కిన ఊరకుక్కలా మూతపడదేం. ఆపరాబాబు ఆపు మనసులోనే బుసబుసా పొంగుతున్నాడు అంబాజీరావు.

ఓనరు పెద్దగా అరచి పళ్ళు పటపటమని కొరికాడు. ఆ శబ్దానికి అంబాజీరావు చెవులు మూసుకున్నాడు. "ఓయ్ ం అంబాజీరావ్! అలా సణిగినా, మనసులోనే గొణిగినా నాకు బి.పి. పెరిగిపోతుంది. నేనంటే ఏమనుకున్నావ్! అసలు..."

మరచిపోయి సణిగినందుకు అంబాజీరావు బాధపడి గబగబా చెంపలువాయించుకుని చకచక రెండు గుంజీలు తీసి వినయంగా చేతులు కట్టుకున్నాడు.

ఓనరు కొంచెం శాంతించాడు. "పిల్లకాకివి నాతో పెట్టుకుంటే చదువుచంకనాకి ఊరెళ్ళి గేదెల్ని మేపుకోవాల్సివుంటుంది. నాతో సన్నిహితంగా వుంటూ నానీడలో నీ చదువును పండించుకో" చెప్పి విసావిసా వెళ్ళిపోయాడు.




అంబాజీరావుకు నీరసం వచ్చి కుర్చీలో కూలబడిపోయాడు.

మర్నాడు ఓనరుకు ఆ పళ్ళశబ్దం ఎలావచ్చిందో ఎంత ఆలోచించినా అంబాజీరావుకు అర్థం కావడంలేదు. అదే ఆలోచించుకుంటూ గేటు తీసుకుని బయటహాలులో ఓనరు లేకపోవడంతో ఎగిరి గంతేసి తలుపు తీసుకుని దభీమని తలుపు మూసుకుని ఆనందంగా పాట పాడుకుంటూ గబగబా స్టౌ వెలిగించి టీ పెట్టుకున్నాడు.

టీ వాసన గాలిలో అలా అలా వెళ్ళి నిద్రపోతున్న ఓనరు ముక్కులో దూరి గురగురలాడింది. అంతే, ఆయన వ్యాఘ్రంగా లేచి వాసన వస్తున్న వైపు ట్రాన్స్‌లో నడచుకుంటూ వెళ్ళాడు. తలుపుమూసి వుండడంతో దబదబబాదాడు.

అంబాజీరావు అనుకోని సంఘటనకు ఉలిక్కిపడి ఓనరు వచ్చాడనే కంగారులో చేతిలోని గిన్నెను వదిలేశాడు. వేడివేడి టీ కాలుమీదపడి లబోదిబోమంటుంటే ఓనరు తలుపు ధనేధనేమని కొడుతున్నాడు ఏమయ్యిందోనని.

అంబాజీరావు విసురుగా వచ్చి తలుపు తీశాడు.

"ఎక్కడ? ఎక్కడా చిక్కని టీ, ఎక్కడున్నది కమ్మని టీ? ఏదీ కమ్మని వాసన చక్కని టీ" అంటూ లోపలకు నడిచాడు.

అంబాజీరావుకు పీకల వరకు కోపం వచ్చింది.

ఏమిటలా చూస్తున్నావ్! టీ ఏది?" విసుక్కున్నాడు ఓనరు.

క్రింద పడిన టీని చూపించాడు అంబాజీరావు మరమర మండిపడుతూ.

బంగారం లాంటి టీని నేలపాలు చేశావ్! అంత అశ్రద్ధ అయితే ఎలాగయ్యా!"

తప్పయిపోయింది. క్రింద కాకుండా నీ నెత్తిన పోస్తే పీడా విరగడయ్యేది. గొణిగాడు అంబాజీరావు.

"అలా గొణగకు అంబాజీరావు! నాకు అసలే బి.పి. ఆరోగ్యం పాడవుతుందని డాక్టర్లు చెప్పారు. చెప్పేదేదో కాస్త బిగ్గరగా చెప్పు."

బిగ్గరగా చెబితే బట్టలు చింపుకుని, జుట్టు పీక్కుని రోడ్లు వెంట పరుగెడుతావ్ మరి అనుకున్నాడు అంబాజీరావు.

"అదిగో మళ్ళీ"

"అబ్బే ఏం లేదండి, చేయిజారి పడ్డాయంతే" చెప్పాడు మెల్లగా.

"చూడు అంబాజీరావు ఈ జారిపోవుడు అనేది చూశావూ...

నన్ను మెంటల్ హాస్పటల్ వరకు సాగనంపుతుంది. కసిగా అనుకున్నాడు మళ్ళీ.

"ఆ సణుగుడేమిటి?"

"మీరు చెప్పేది చాల కరెక్ట్ అంటున్నానంతే!" చెప్పాడు అంబాజీరావు వినయంగా.

"నేనెప్పుడు చాలా కరెక్ట్‌గా చెబుతాను. కాకపోతే..."



కొడుతున్నారు

"ఏమిటదివదినా" వొంటినిండా ఆ దెబ్బలు? తాగొచ్చి మీ ఆయన మళ్ళీ తన్నాడా?"

"ఇంతకు ముందు మావారు సారా తాగిన మైకంలో నావ గొట్టేవారు! ఇప్పుడు సారా దొరకటం లేదన్న కోపంతో నావ గొడుతున్నారొదినా!!"

— డా: ఆర్. విజయకుమార్, రెడ్డిపాలెం.

"ఛూ. మీ బతుకులు పాడుగాను. నదువుకున్నోళ్ళు నదువురాని వాళ్ళ కన్న అన్నాయంరా. పైసకి పీ తినే మీరంతా. ఎవరు పైసలిస్తే అళ్ళు చెప్పినట్లు చేసి దేసాన్ని అమ్ముకునే బాడాకావ్‌లు మీరురా. నేను కాను.."

"నా బిడ్డపోయింది. నా బంగారు తల్లి పోయిందిరా లుచ్చల్లారా! చేస్కోండిరా బందులు. చేస్కోండి విందులు, చేస్కోండి."

నూరిగాడు దుఃఖం, ఉన్మాదంతో, తప్ప తాగిన వాడిలా నడీ రోడ్డుమీద నిలబడి అటూ ఇటూ తిరుగుతూ అరుస్తున్నాడు. ఏడుస్తున్నాడు. చేతుల్లో నిర్జీవంగా పడుకున్న బిడ్డని మాటిమాటికి ముద్దు పెట్టుకుంటున్నాడు.

ఇప్పుడు నూరిగాడికి గిరాకి గురించి దిగులు లేదు.

ఇప్పుడు నూరిగాడికి తిండి గురించి బెంగ లేదు.

ఇప్పుడు నూరిగాడికి ఉన్నది ఒక్కటే బెంగ- దిగులు.

తన బిడ్డ అంత్యక్రియలు చెయ్యడానికి డబ్బులు కావాలి.

అదీ అతని దిగులు.

ఎవరిస్తారు?

ఏ అభ్యుదయ పార్టీ ఇస్తుందీ?

ఏ అపోజిషన్ పార్టీ ఇస్తుందీ?

"నాకిప్పుడు పైసలెవరిస్తారు?" నడీరోడ్డు మీద శవాన్ని చేతుల్లో పెట్టుకుని పిచ్చిగా అటూ ఇటూ చూస్తూ ప్రశ్నిస్తుంటే అతనికి తోడుగా ప్రకృతి కూడా ప్రతిధ్వనితో ప్రశ్నిస్తోంది.

"నాకిప్పుడు పైసలెవరిస్తారు?"

*

# కాలేజీ తమాషాలు

నిర్వహణ: **యన్. రాంచందర్ రావు**



## ఆయుర్వేదం

అని మేము ఇంటర్ చదువుకొనే రోజులు. మాకు తెలుగు లెక్చరర్ క్లాసు జరుగుతోంది. లెక్చరర్ వేదాల గురించి చెపుతున్నాడు. ఒక అమ్మాయిని వేదాలు ఎన్ని అడిగాడు. 5 అన్నది. 4 వేదాలు చెప్పి 5 ఆయుర్వేదం అన్నది ఆ లెక్చరర్ అన్ని వేదాలు వుంటాయి కాని ఆయుర్వేదం వుండదని చెప్పేసరికి క్లాసంతా గొల్లున నవ్వారు. ఆ అమ్మాయి కూడా మాతో శృతి కలిపింది.


— సి. హెచ్. సురేష్‌కుమార్,
సూర్యాపేట.



## డిస్కోబాబు

మా కాలేజీలో ఒక ఇంగ్లీషు లెక్చరర్ మాట, నడక, డ్రెస్ అన్నీ విషయాల్లో చాలా స్టయిల్‌గా మైన్‌టైన్ చేస్తుండేవారు. ఆయన్ని అందరూ 'డిస్కోబాబు' అని పిలిచేవారు. నేను నా పక్కన కూర్చున్న అమ్మాయితో మన కాలేజీలో ఒక లెక్చరర్ చాలా స్టయిల్‌గా ఉంటారట. ఆయన్ని 'డిస్కోబాబు' అని పిలుస్తారట అని చెప్పాను. ఇంగ్లీషు పాఠం రాగానే ఆయన క్లాస్‌కు వచ్చారు. ఈయనే 'డిస్కోబాబు' అని ఆ అమ్మాయికి చూపించాను. ఆ అమ్మాయి ఏడుపు మొహం పెట్టి ఆయన మా నాన్నగారు అనటంతో ఒక్కసారిగా గతుక్కుమన్నాను. తరువాత ఇద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యామనుకోండి.

— యన్.ఎల్. సురేఖ, 15–231,
యస్.యన్. పురం, గుడివాడ.



## కీపూ

నేను బి.కాం ఫైనల్ ఇయర్ చదివేటపుడు మా ఇన్‌కమ్ టాక్స్ లెక్చరర్ ప్రాబ్లమ్స్ చెప్పేటప్పుడు... అవి ఏయే సంవత్సరాలలో ఎగ్జామ్స్‌లో వచ్చినవో ఆ 'డేటు' కూడా చెబుతూ ప్రాబ్లమ్స్ వేయిస్తూ వుండేవారు. ఒకసారి ఒక ప్రాబ్లమ్ యొక్క 'డేటు' రెండుసార్లు చెప్పినా నా మిత్రుడు ఒకడు 'డేటు' ఎప్పుడు అని అడుగగా ప్రక్కనే వున్న నేను వెంటనే 'కీపూ' వ్రాసుకో అని చెప్పగానే జంట్స్ అందరూ నవ్వు ఆపుకోలేక నవ్వుతుంటే, లేడీస్ ఆశ్చర్యంగా, లెక్చరర్ నా వైపు సీరియస్‌గా చూస్తుంటే... పరిస్థితి గమనించిన నేను వెంటనే 'కీపూ' అంటే క్రీస్తుపూర్వం' అని సర్ది చెప్పగా అప్పుడు మా లెక్చరర్ గారు, లేడీస్ 'చిరునవ్వులు' చిందించగా— నా మిత్రులు నా 'సమయస్ఫూర్తి'కి అభినందించకుండా వుండలేకపోయారు.

— సి. హెచ్. రంగారావు, బి.కాం,
సత్తెనపల్లి.